నవభూమి
www.navabhoomidaily.com
5
హైదరాబాద్
ఆదివారం
07 : సెప్టెంబర్ : 2025

# గంజాయి అమ్మే ఆరుగురి అరెస్టు

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 6:-** మిర్యాలగూడలో గంజాయి అమ్ముతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్టు డిఎస్పి కె. రాజశేఖర్ రాజు తెలిపారు. శనివారం స్థానిక ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా మాదకద్రవ్యాల నిర్మూలన్, మిషన్ పరివర్తన్ లో భాగంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశంతో శనివారం ఉదయం మిర్యాలగూడ పట్టణం శివారు రాంనగర్ బంధం శ్రీహనూన్ వెంచర్ లో బీహారీలు గంజాయి అమ్ముతున్నారన్న సమాచారంతో ఎస్ఐ ఎ. సైదిరెడ్డి సిబ్బందితో ఆరుగురిని అదుపులోకి తీసుకుని విచారించి వారి వద్ద ఉన్న నల్లబ్యాగులోని 1.140 కిలోల గంజాయి 3పాకెట్లు, 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. బీహార్ కు చెందిన సాగంద్ కుమార్, కరణ్ కుమార్ మిర్యాలగూడకు వస్తు గంజాయి తీసుకోచ్చి మిర్యాలగూడ వాసులైన కుక్కల వంశీ, దైద జగదీష్ పరిచయమై గంజాయి తాగే వారన్నారు. అదేవిధంగా గంజాయి అలవాటున్న షేక్ హైమద్, జంపాల నిఖిల్, వారికీ తోడై జల్సాలు చేసుకునే వారన్నారు. దీంతో తలా రూ.1500ల చొప్పున వేసుకుని 9000 రూపాయలతో రెండు కిలోల గంజాయి బీహార్ నుండి తెప్పించి వంద గ్రాముల ప్యాకెట్లు చేసి రూ.2500లకు అమ్మి రూ.20,000 సంపాదించారని, సమానంగా పంచుకుని జల్సాలు చేసుకున్నారని ఆయన తెలిపారు. నిందితులు సాగంద్ కుమార్ సింగ్, కరణ్ కుమార్, కుక్కల వంశీ, దైద జగదీష్, షేక్ హైమద్, జంపాల నిఖిల్ లను స్థానిక జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చామని ఆయన తెలిపారు. కేసును చాకచక్యంగా చేదించిన ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం. నాగభూషణరావు ఎస్ఐ సైదిరెడ్డి, కాన్స్టేబుల్ నల్లగంతుల శ్రీను, నర్సింహా, బూర వీరబాబు, నిమ్మనగోటి సంధ్య, భీమనపల్లి ప్రసాద్ లను డిఎస్పీ అభినందించారు.



# మిర్యాలగూడ మండల జడ్పిటీసి, ఎంపీటీసీ డ్రాఫ్ట్ ఓటర్, పోలింగ్ బూత్ల జాబితా



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 6:-** రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం ఎంపీటీసీలు, జడ్పీటీసీ ఎన్నికలు 2025 నిర్వహించుటకు ముసాయిదా ఫోటో ఓటర్ల, పోలింగ్ కేంద్రాల జాబితాను మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ప్రజల కోసం నోటీసు బోర్డుపై ఏర్పాటు చేశామని ఎంపీడిఓ ఎం.శేషగిరిశర్మ తెలిపారు. డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితాలు పరిషత్ కార్యాలయంలో పెట్టామన్నారు. మొత్తం 19 ఎంపీటీసీలు, 1 జడ్పీటీసి, మిర్యాలగూడ మండలం ఓటర్లు 55180, మొత్తం పోలింగ్ కేంద్రాలు 99 ఏర్పాటు చేశామన్నారు. పరిశీలించి ఈ నెల 6 నుండి 8 వరకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే సమర్పించాలన్నారు. ఈ నెల 8 ఉదయం 11:30 గంటలకు మండల స్థాయి రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తామని హాజరు కావాలని కోరారు. ఈ నెల 9న క్లైమ్స్ అభ్యంతరాలు సూచనలను పరిష్కరిస్థామన్నారు. తుది ఎంపీటీసీ జడ్పిటిసి ఓటరు, పోలింగ్ స్టేషన్ల జాబితా ఈ నెల 10న నోటీసు బోర్డుపై పెడ్తామన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు మధుబాబుకు ఘనసన్మానం



**భూదాన్ పోచంపల్లి నవభూమి సెప్టెంబర్ 6:** పురపాలక కేంద్రంలోని ముక్తాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పంతుల మధుబాబుకు శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు ను పొందారు. ఈ నేపథ్యంలో శనివారం గ్రామంలోని మాజీ కౌన్సిలర్ కొంగరి కృష్ణ, మాజీ సర్పంచ్ మునుకుంట్ల బాలచంద్రన్ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ బండారు ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయనకి శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన మధుబాబు ఉపాధ్యాయ వృత్తికి చేస్తున్న కృషి ఎనలేనిదనివారుఅన్నారు. ఇప్పటికే గ్రామంలో పాఠశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడంలో ఆయన చేస్తున్న సేవలు ఎంతో గొప్పగా ఉన్నవని వారు కొనియాడారు. కార్యక్రమంలో వీరితోపాటు నాయకులు సిద్ధ గోని రాజ మల్లేష్ గౌడ్, నక్కల రాజిరెడ్డి, ఇట్టమని నరేందర్, సప్పిడి శేఖర్ రెడ్డి, ఒంటెద్దు రాజు, ఒంటెద్దు ఎల్లయ్య, వినోద్ రెడ్డి, కొండమడుగు బాలకృష్ణ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జిట్టా బాలకృష్ణారెడ్డి ప్రధమ వర్ధంతి



**భూదాన్ పోచంపల్లి నవభూమి సెప్టెంబర్ 6:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో శనివారం మలి దశ తెలంగాణ ఉద్యమ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి ప్రధమ వర్ధంతి జిట్ట అభిమాన సంఘం ఆధ్వర్యంలో నేతాజీ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమాన సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం లో జిట్ట బాలకృష్ణారెడ్డి చూపించిన పాత్ర మరువలేనిదని ఆయన అన్నారు. మూసి కాలుష్య కోరల నుండి నియోజకవర్గ కోసం ఆయన చేసిన పోరాటం గొప్పదని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్ము భానుచందర్, మైసగొని వెంకటేష్ గౌడ్, ముద్దంసత్యం యాదవ్, రామిడి నరేందర్ రెడ్డి, బలం రామకృష్ణ, చేరాల నిఖిల్, రావుల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# అడవిదేవులపల్లి మండల ముసాయిదా జడ్పిటీసి, ఎంపిటీసి ఓటర్, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రదర్శన

**మిర్యాలగూడ నవభూమి:** తెలంగాణ ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం శనివారం ఎంపీటీసీలు, జడ్పీటీసీ పోలింగ్ కేంద్రాల వారిగా ముసాయిదా ఫోటో ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాను మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ప్రజల పరిశీలనకై నోటీసు బోర్డుపై పెట్టామని ఎంపీడిఓ మాతంగి రమేష్ శనివారం విలేఖరులకు తెలిపారు. ఇట్టి డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ల జాబితా మరియు డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితాలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం అడవిదేవులపల్లి లో అందుబాటులో ఉన్నవి. మొత్తం 5 ఎంపీటీసీలు, 1 జడ్పీటీసీ మొత్తం ఓటర్లు 14674 మొత్తం పోలింగ్ కేంద్రాలు 26. పరిశీలించి ఈ నెల 6 నుండి 8 వరకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే సమర్పించాలన్నారు.




# టీవీ 5 పాత్రికేయుడు భాస్కర్ గుండెపోటుతో మృతి

◆ ఎంపీ, ఎంఎల్ఏ, మాజీ ఎమ్మెల్యేలు, ప్రముఖులు, జర్నలిస్టుల సంతాపం ◆ అంత్యక్రియలకు భారీగా జనం

◆ భాస్కర్ కుటుంబాన్ని ఆదుకుంటామన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు



**మిర్యాలగూడ నవభూమి సెప్టెంబర్ 6:-** మిర్యాలగూడ డివిజన్ టీవీ 5 రిపోర్టర్, సిటీ కేబుల్ న్యూస్ రీడర్ సీనియర్ జర్నలిస్టు దండ భాస్కర్ (52) శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. సుదీర్ఘ కాలం జర్నలిస్ట్ వృత్తిలో ఉంటూ సేవలు అందించారు. మృతునికి భార్య సునంద, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. భాస్కర్ మృతి వార్త పట్టణంలో వ్యాపించడంతో విషాదం నెలకొంది. ఆయన మృతి పట్ల మిర్యాలగూడ జర్నలిస్టులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యినట్టు తెలిపారు. భారీగా జనం ఆయన అంత్యక్రియలు శనివారం నిర్వహించారు. మరణించి మరొకరికి చూపు కల్పించాలనే లక్ష్యంతో భాస్కర్ నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. లయన్స్ క్లబ్ డైమండ్ నేత్ర నిధి ఆధ్వర్యంలో నేత్రాలను సేకరించారు. మరణించిన తర్వాత కూడా భాస్కర్ కండ్లు మరొకరికి ఉపయోగపడాలని దానం చేశారు. నేత్రనిధి నిర్వాహకులు లయన్ మాశెట్టి శ్రీనివాస్ డైమండ్ ఆధ్వర్యంలో నేత్రాలను సేకరించారు. డాక్టర్ జె.రాజు ముక్కపాటి వెంకటేశ్వరరావు ఉన్నారు. విషయం తెలుసుకున్న పట్టణ ప్రముఖులు, జర్నలిస్టు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి భాస్కర్ మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ఫోన్లో సంతాప తెలిపారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ భాస్కర్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ కుటుంబానికి 50 వేల ఆర్థిక సహాయం చేశారు. ఇద్దరు కూతుళ్ళ చదువుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి 10వేలు, దామరచర్ల మాజీ జడ్పిటిసి హాతీరామ్నాయక్ 5 వేలు ఆర్థిక సహాయం చేశారు. మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్రెడ్డి, బీఎస్పీ నాయకులు డా. జె.రాజు, ప్రజా సైన్స్ వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ముప్పా రామారావు, మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు, టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కస్తూరి ప్రభాకర్, విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు అంబటి నాగయ్య, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం ఒన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భావండ్ల పాండు, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, పొదిల శ్రీనివాస్, మద్రి ఎలియాస్, పాతూరి శరత్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేష్, ఖమ్మంపాటి శంకర్, సైదా నాయక్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దైద సత్యం, బిఆర్ఎస్ నాయకులు పూనాటి లక్ష్మీనారాయణ, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, సాదినేని శ్రీనివాసరావు, షోయబ్, తిరందాసు విష్ణు, గణేష్, సుధీర్ కుమార్, బంజారా ఉద్యోగుల సంఘం కన్వీనర్ దశరథ నాయక్, బీసీ జేఏసీ కో కన్వీనర్లు చేగొండి మురళీ యాదవ్, దాసరాజు జయరాజు, జర్నలిస్టులు సంతాపం ప్రకటించారు.







# డిజిటల్ లింగ భేదం,ఆర్థిక ఆభివృద్ధిపై పవర్ ప్రజెంటేషన్

**జనగామ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్(06):** గోవా రాష్ట్రంలో ఫ్రిడ్రిక్ ఎబర్ట్ స్టిఫ్టుంజ్ ఇండియా సంస్థ ఆర్గనైజ్ చేసిన సెమినార్లో శనివారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్యపాల్గొని మహిళలు డిజిటల్ ప్రపంచంలో ఎదుర్కొంటున్న సమస్యలు, మహిళల శక్తివృద్ధికి అవసరమైన చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వివరించారు. ఈసందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, చిన్న మధ్య తరగతి ఆదాయం కలిగిన దేశాల్లో మహిళలు పురుషుల కంటే 8శాతం తక్కువగా మొబైల్ ఫోన్లు కలిగి ఉన్నారని స్మార్ట్ ఫోన్ వినియోగంలో 13శాతం తేడా ఉన్నట్లు వివరించారు. 405 మిలియన్ల మంది మహిళలు ఇంకా డిజిటల్ ప్రపంచానికి చేరుకోలేదని, దీని వల్ల మహిళల అభివృద్ధికి పెద్ద ఆటంకమవు తున్నట్లుతెలిపారు. భారతదేశంలో 75శాతం మహిళలు మాత్రమే మొబైల్ ఫోన్ కలిగి ఉండగా స్మార్ట్ ఫోన్ వినియోగం కేవలం35శాతం మాత్రమే ఉందని వెల్లడించారు. ఈడిజిటల్ గ్యాప్ వల్ల మహిళల ఆర్థిక స్వావలంబన,విద్య, ఆరోగ్య సేవలు పొందడంలో సమస్యలు ఏర్పడుతున్నాయని చెప్పారు. మహిళల పురాతన శక్తి ప్రతీకగా వరంగల్ ప్రాంతంలోని చారిత్రక ఘటనలనువివరించారు. కాకతీయ రాణీ రుద్రమదేవి నాయకత్వం,సమ్మక్క సారలమ్మ పూజలు వంటి చారిత్రక సంఘటనలతో మహిళల శక్తిని వివరించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించడం, వడ్డీరహిత రుణాలు, మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ344 కోట్ల వడ్డీలేని రుణాలను విడుదల చేయడం జరిగిందన్నారు. ఆరోగ్యసేవలకు 10 లక్షల వరకూ సౌకర్యం, 2,500 నెలకు ఆర్థిక సహాయం వంటి సమర్థమైన పథకాలు అమలు అవుతున్నట్లు వివరించారు. డిజిటల్లోమహిళలఅసమానతలు తగ్గించేందుకు తక్కువ ధరకే మొబైల్ డివైసులు అందించడం, డిజిటల్ విద్య,మౌలిక సదుపాయాలు పెంపొందించడం అత్యవసరమని వరంగల్ ఎంపీ డా.కావ్య అన్నారు. ఈదిశగా ఇందిరమ్మరాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి కోసం గణనీయమైన కృషి చేస్తున్నదని అన్నారు. ఈసదస్సులో మహిళ నాయకులు తమిళనాడు ఎంపీ ఆర్.సుధ, ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి తో బాటు పలువురు మహిళా నాయకులు పాల్గొన్నారు.





## యూరియా పట్ల అవగాహన లేకుండా

# మాట్లాడుతున్న ప్రతిపక్ష పార్టీలు



**కాటారం,సెప్టెంబర్ 6 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ఇటీవల కాలంలో బిజెపి నాయకుడు చల్ల నారాయణరెడ్డి మరియు బిఆర్ఎస్ నాయకుడు పుట్ట మధు లు అవగాహనా లేకుండా అనాలోచితంగా మాట్లాడుతూ రైతులను తప్పు దోవ పట్టిస్తున్నారని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో విమర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ యూరియా అనేది కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేయబడుతుంది. రైతులకు కావలసిన యూరియాను అంచనా వేసి ఆయా రాష్ట్రాలకు పంపించాల్సిన బాధ్యత కేంద్రంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలోని నరేంద్ర మోడీ సర్కార్ మాత్రమే అని పేర్కొన్నారు. యూరియాకు రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేకున్నా యూరియా కొరతను రాష్ట్ర ప్రభుత్వం పై,రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పై నేపం నెట్టి పత్రికా సమావేశాల్లో మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనమని తీవ్రంగా ఖండించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మొదటి నుండి రైతుల పట్ల కపట ప్రేమను ప్రదర్శిస్తుందని రైతులపై ఏడు నల్ల చట్టాలు చేసి బలవంతంగా రుద్దగా యావత్ దేశం తిరుగుబాటు చేసి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేసి ఆ చట్టాలను తొలగించేలా చేయడం జరిగిందన్నారు. ఈ దేశాన్ని ఈ దేశ సంపదను అంబానీ అదాని చేతుల్లో పెట్టడానికి కార్పొరేట్ వ్యవస్థను తీసుకురావడానికి కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే అందుకు రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీ మద్దతు పలుకు తుందన్నారు. ఈ రాష్ట్రంలో యూరియా కొరత ఉందని దానికి పూర్తి బాధ్యత మా బిజెపి పార్టీదేనని కేంద్రంలోని నరేంద్ర మోడీ దేనని సాక్షాత్తు చట్టాలు తెలిసిన వ్యక్తి బిజెపి పార్టీకి చెందిన ఎంపీ రఘునందన్ రావు పత్రికా సమావేశంలో పేర్కొనడం జరిగింది అని తెలిపారు. ఆపరేషన్ సింధూర్ వల్ల యూరియా రావడంలో ఆలస్యం జరిగిందని అందుకు పూర్తి బాధ్యత మాదేనని ఇబ్బందులకు కారణం కూడా మా బిజెపి పార్టీ దేనని రఘునందన్ రావు అంగీకరించడం కూడా జరిగిందన్నారు. కానీ స్థానికంగా ఉన్న బిజెపి పార్టీ నాయకులు అందుకు విరుద్ధంగా మాట్లాడడం ప్రవర్తించడం వారి రాజకీయ అవివేకానికి నిదర్శనం అని అన్నారు. మండలాలలో యూరియా కృత్రిమ కొరతకు కారకులు కూడా బిజెపి పార్టీ వారేనని అందుకు సహకరించిన టిఆర్ఎస్ పార్టీ వారు కూడా పూర్తి బాధ్యత వహించాలని అందుకు రైతులకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. చల్ల నారాయణ రెడ్డి,పుట్ట మధు లు మతి భ్రమించి మంత్రి శ్రీధర్ బాబు ను,శ్రీను బాబు లను అనవసరంగా ఆరోపణలు చేస్తూ ఉన్నారని వారు విమర్శించారు. వీరు ప్రజలను రైతులను తప్పు దోవ పట్టించి శాంతంగా ఉన్న ప్రాంతాన్ని కల్లోల ప్రాంతంగా మార్చాలని కుట్ర పన్నుతున్నారని అందుకు పూర్తి బాధ్యత వహించవలసి వస్తుందని రాబోవు కాలంలో ప్రజల చేతిలో శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,టిపిసిసి మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు అంగోతు సుగుణ,డిసిసి జనరల్ సెక్రటరీ కుంభం స్వప్న,జిల్లా కాంగ్రెస్ కిషాన్ అధ్యక్షుడు వోన్న వంశవర్ధన్ రావు, యువజన కాంగ్రెస్ మంథని డివిజన్ అధ్యక్షులు చీమల సందీప్,మండల ప్రచార కమిటీ చైర్మన్ కుంభం రమేష్ రెడ్డి,మండల మహిళా విభాగం అధ్యక్షురాలు జాడి మహేశ్వరి,మాజీ ఉపసర్పంచ్ కొట్టే ప్రభాకర్,మండల మాజీ కో ఆప్షన్ సభ్యుడు అజీజ్,మాజీ సర్పంచి తిరుపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు చీమల రాజు,కొట్టే శ్రీహరి, మంత్రి నరేష్,మంత్రి ప్రభాకర్,జాడి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల వ్యతిరేక వక్ఫ్ బోర్డు జిఓను రద్దు చేయాలి

## బిఆర్ఎస్ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు రెహ్మాన్ ఖాన్



**మిర్యాలగూడ నవభూమి సెప్టెంబర్ 6:-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టం -2025 ప్రకారం జిఓ. నెంబర్ 76 ను రద్దు చేయాలని బి ఆర్ ఎస్ మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షులు రెహ్మాన్ ఖాన్ కోరారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు సిఇఓ ను అన్య మతస్థులకు కట్టబెట్టే ఆలోచనను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధులు అసెంబ్లీలో తమ గళం వినిపించిన అప్రజాస్వామిక జిఓను రద్దు చేయించాలని లేని యెడల ముస్లిం ప్రజానికం కాంగ్రెస్ పార్టీకి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ముస్లిం మైనారిటీల సంక్షేమం పట్ల కానీ చిత్తశుద్ధి లేకపోవడం మరియు బిజెపి బూచితో భయపెట్టి ముస్లిం మైనారిటీల గంపగుత్త ఓట్లతో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి, మంత్రులు తమ తమ నియోజకవర్గాలు, జిల్లాలలో వక్ఫ్ ఆస్తులకు తమ స్వంత వెంచర్లు ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలు దండుకుంటూ అడ్డు చెప్పిన ముస్లిం మత పెద్దలను, నాయకులను అధికారుల ద్వారా భయాందోళనలకు గురి చేస్తూ ప్రలోభాలకు ఆశచూపి కోట్ల ప్రజా సొమ్మును దోచుకుంటున్నారు ఇందుకోసమేనా అని ప్రశ్నించ చారు మనం వీరికి ఓట్లు వేసి గెలిపించింది. వీరేనా నాయకులన్నారు. ఇప్పటికైనా ఇలాంటి నాయకులకు బుద్ధి చెప్పాలని వీరికి ప్రజా క్షేత్రంలో ఓడించాలని కోరారు.

# జెడ్పీహెచ్ఎస్ కంబాలపల్లిలో స్ఫూర్తి,నేబ్రాస్క తెలుగు సమితి ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ





**మహబూబాబాద్ టౌన్ సెప్టెంబర్ 06, నవభూమి ప్రతినిధి:** జెడ్పీహెచ్ఎస్ కంబాలపల్లి పాఠశాలలో సెప్టెంబర్ 6న ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ పరీక్షకు రాయబోయే 8వ తరగతి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ - తెలుగు సేవా సమితి ఆఫ్ నేబ్రాస్క సహకారంతో నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కె. గిరిజ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, పేద విద్యార్థుల భవిష్యత్తు పట్ల స్ఫూర్తి ఫౌండేషన్ చూపిస్తున్న సేవా దృక్పథం ప్రశంసనీయమైంది. ఈ సంస్థ మాదిరిగానే మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని తెలిపారు సంస్థ ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య మాట్లాడుతూ, పేద విద్యార్థులకు అన్ని విధాలుగా సహాయం చేయాలనే లక్ష్యంతోనే ఈ పుస్తకాలను అందిస్తున్నాం. ఎన్ఎమ్ఎమ్ఎస్ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి ఇంటర్మీడియట్ వరకు ప్రతి సంవత్సరం రూ.12,000 చొప్పున స్కాలర్షిప్ అందుతుంది. కావున విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తీర్ణులు కావాలని సూచించారు. స్ఫూర్తి ఫౌండేషన్ గతంలో కూడా పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందించి సేవలు అందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రామసహాయం శ్రీధర్ రెడ్డి, సభ్యులు వీరిశెట్టి వినోద్, ఉపాధ్యాయులు జి. ఉప్పలయ్య, సోహెన్ బీ, శ్రీనివాసరావు, తిరుపతి సతీష్ కుమార్, ఝాన్సీ, కృష్ణమూర్తి, వీరభద్రం, వెంకటేశ్వర్లు, యుంగేందర్, కవిత తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

**రామగిరి, సెప్టెంబర్ 06 (నవభూమి న్యూస్):** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కల్వచర్ల గ్రామంలోని ప్రగతి విద్యా సంస్థల లో పనిచేస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా శనివారం ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ టీచర్ అంటే కేవలం బోధించే వ్యక్తి కాదు. వారు జ్ఞానం పంచేవారు, విలువలు నేర్పేవారు, సమాజానికి మంచి పౌరులను తయారు చేసే శిల్పులు. ఒక గురువు చేతిలో విద్యార్థి భవిష్యత్తు రూపుదిద్దుకుంటుంది. మనందరం జీవితంలో ఏ స్థాయిలో ఉన్నా, దానికి మూలం మన గురువులు. వారు క్రమశిక్షణ, కృషి, నీతి మార్గం చూపించారు. గురువుల స్థానం దేవుని కన్నా గొప్పది అనే నానుడి వృథా కాదు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. ఈ సందర్భంలో లయన్స్ క్లబ్ తరపున మన గురువులందరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము. మీరందరూ విద్యారంగంలో చేసిన సేవలు మరువలేనివి. ఈ సన్మానం ఒక గుర్తింపు మాత్రమే, కానీ మీ సేవలకు మా తరుపున మీకు గౌరవం, కృతజ్ఞతలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి విద్యాసంస్థల కరెస్పాండెంట్, క్లబ్ కార్యదర్శి అబ్బు కేశవ రెడ్డి,క్లబ్ డైరెక్టర్ , టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజి రెడ్డి,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, ప్రగతి స్కూల్ డైరెక్టర్ మిరియాల నాగరాజకుమారి, లక్ష్మా రెడ్డి, ప్రిన్సిపల్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ అన్నపూర్ణేశ్వరి కాశీవిశ్వేశ్వర దేవాలయాల పునరుద్ధరణకు సహకరించండి



**కాటారం సెప్టెంబర్06 నవభూమి:** కాటారం మండలం దామెరకుంట గ్రామ సమీపంలో గోదావరి నది తీరాన శ్రీ అన్నపూర్ణేశ్వరి కాశీ విశ్వేశ్వర దేవాలయ పునరుద్ధరణ కార్యక్రమం చేపడుతున్నట్లు దామెరకుంట దేవాలయ కమిటీ పేర్కొన్నది. ఈ దేవతల విగ్రహాలు రెండు వటవృక్షాల మధ్యలో పూర్వకాలంలో వెలిశాయని ఇట్టి ప్రదేశము మానేరు నది గోదావరి నది కలిసే చోట కలదని తెలిపారు. మానేరు అనగా మాండవ మునిచే తీసుకురాబడినదని గోదావరి నది అనగా గౌతమునిచే తీసుకురాబడినదని తెలియజేశారు. ఈ రెండు నదులు కలిసే స్థలమును మాండవ సంఘము అని అంటారన్నారు. ఇచ్చట నుండి రెండు నదులు ఉత్తర దిశగా ప్రవహించడం గొప్ప విశేషమని ఆధ్యాత్మిక గురువులు తెలియజేస్తున్నారు. ఈ మాండవి సంఘంలో స్నానమాచరించి శ్రీ అన్నపూర్ణేశ్వరి కాశీవిశ్వేశ్వర దేవాలయమును దర్శించిన వారికి ఇహమందు భుక్తి పరమందు ముక్తి పొంది మానవ జన్మలో ధన్యులై తరిస్తారని అనుభవజ్ఞులైన ఆధ్యాత్మికవేత్తలు తెలియజేస్తున్నారు. ఇట్టి విషయాలు మహా ఋషులచే రచింపబడిన కాళేశ్వరం అనుగ్రంథం నుండి స్వీకరించబడినవని దేవాలయ కమిటీ పేర్కొన్నది. ఈ ప్రదేశం కాటారం మండలం దామెరకుంట గ్రామంలో కలదన్నారు. ఇచ్చట పుష్కరునిచే స్థాపించబడిన పుష్కరేశ్వరుడను శివలింగం కలదు, కావున భక్తులు మరియు దాతలు అందరూ ముందుకు వచ్చి ఈ దేవాలయ నిర్మాణమునకు వస్తువు లేదా ధన రూపేనా సహకరించి తరించగలరని దామెరకుంట దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వానిస్తున్నారు.

## నూతన బ్యాంకు మేనేజర్‌గా పి.మధు బాధ్యతల స్వీకరణ



**మహాముత్తారం సెప్టెంబర్6 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు నూతన మేనేజర్ గా పి. మధు బాధ్యతలు స్వీకరించారు. గతంలో మహాముత్తారం బ్యాంకు మేనేజర్ గా పనిచేసిన సంతోష్ సిద్దిపేట జిల్లా కొమురవెల్లికి బదిలీ కాగా ఆయన స్థానంలో కొత్తగూడెం భద్రాద్రి జిల్లా బూర్గంపాడు మేనేజర్ గా పనిచేసిన పి.మధు శనివారం మహాముత్తారం టీజీబీ బ్యాంకు మేనేజర్ గా నూతన బాధ్యతలు స్వీకరించారు.

## అవగాహన లేని నాయకులు విద్యా వ్యవస్థ గురించి మాట్లాడటం హాస్యాస్పదం



**మహాముత్తారం సెప్టెంబర్06 నవభూమి:** మహాముత్తారం మండలంలో విద్య వ్యవస్థ గురించి బిజెపి నాయకులు మాట్లాడడం హాస్యస్పదంగా ఉందని మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఆలోత్ రూబీన్ నాయక్ అన్నారు. మంథని నియోజకవర్గంలో విద్యారంగంలో మంత్రి శ్రీధర్ బాబు ఎనలేని కృషి చేశారని అది మరువలేనిది అన్నారు. మహాముత్తారం బీసీ హాస్టల్, మోడల్ కాలేజీ హాస్టల్ భవనాలను త్వరలో నిర్మాణం కాబోతున్నాయని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గంలో ప్రాథమిక విద్యాలయాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిర్మించారని బిజెపి, తెరాస పాలనలో విద్యావ్యవస్థను పట్టించుకోక నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. మండల అభివృద్ధి పట్ల నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే మీ బీజేపీ కేంద్ర మంత్రులతో మాట్లాడి మండలానికి సెంట్రల్ స్కూల్స్ నవోదయ పాఠశాలలు, కళాశాలలు, ఐఐటి, ట్రిబుల్ ఐటీ, వంటి విద్యాలయాలను మంజూరు చేసి విద్యావ్యవస్థ గురించి మాట్లాడాలని రూబీన్ ఎద్దేవ చేశారు. కేంద్ర ప్రభుత్వం విద్యను కార్పొరేట్ వ్యవస్థలో విలీనం చేసి ప్రైవేట్ యూనివర్సిటీల బిల్లు అమలు చేసి పేదలకు విద్యను అందని ద్రాక్షగా చేసింది బిజెపి ప్రభుత్వమని ఆయన విమర్శించారు. బిజెపి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం మానుకొని కేంద్ర ప్రభుత్వం నుండి విద్య పరంగా నిధులు మంజూరు చేయించాలని ఆయన అన్నారు. బిజెపి నాయకులు మంత్రి శ్రీధర్ బాబు పై అనవసరమైన ఆరోపణలు, విమర్శలు చేస్తే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తగిన బుద్ధి చెబుతామని ఆలోత్ రూబీన్ హెచ్చరించారు.

## అధికారుల నిర్లక్ష్యం మూలంగానే కూలీ డబ్బులు రావడం లేదు

### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్



**భూపాలపల్లి,సెప్టెంబర్ 6 నవభూమి ప్రతినిధి:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేసిన కూలీలకు నేటి వరకు కూలీ డబ్బులు రాకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ అన్నారు.శనివారం రోజున మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడుతూ ఈ సంవత్సరం మార్చి నుండి జూన్ వరకు ఉపాధి ఉపాధి కూలీలు ఎండను సైతం లెక్క చేయకుండా అర్ధాకలితో పస్తులు ఉంటూ ఉపాధి పనులు చేస్తే ప్రభుత్వం కూలి డబ్బులు మంజూరు చేయకపోవడం సరైంది కాదు అని పేర్కొన్నాడు.సంబంధిత మండల ఈజీఎస్ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే కూలీలకు సకాలంలో డబ్బులు అందడం లేదని ఆరోపించాడు.కూలీలు పస్తులు ఉండి పనులు చేస్తే కూలీ డబ్బులు రాక పోవడంతో కూలీలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలియ జేశాడు.ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి ఉపాధి హామీ కూలీలకు రావలసిన కూలీ డబ్బులు మంజూరు చేసి వారి అకౌంట్ల లో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.

## ప్రమాద బాధితులను పరామర్శించిన నాయిని శ్రీనివాస్



**కాటారం,సెప్టెంబర్ 6 నవభూమి ప్రతినిధి:** కాటారం గ్రామ పంచాయితీ సిబ్బంది అయిన పాడి సత్యం రాజు,తోట శేఖర్ లను శనివారం రోజున కారు ఢీ కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డారు.ఈ ఘటన విషయం తెలుసుకున్న కాటారం మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్ వారిని పరామర్శించి ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం కోసం కృషి చేస్తానని గాయపడిన వారికి ధైర్యం ఇచ్చారు.ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి షగీర్ ఖాన్,పున్నం రమేష్,చిలువేరి రూపేష్ లు ఉన్నారు.

## బైక్‌ను ఢీ కొట్టిన కారు... పలువురికి గాయాలు

**కాటారం,సెప్టెంబర్ 6 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రంలో శనివారం రోజున కారు బైక్ ఢీ కొట్టిన సంఘటనలో బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు. వివరాల్లోకి వెళితే కాటారం నుండి మహాదేవపూర్ వైపు వెళ్తున్న కారు,అటు వైపు నుండి కాటారం మండల కేంద్రానికి వస్తున్న బైక్ ను బలంగా ఢీ కొట్టడంతో బైక్ పై ప్రయాణిస్తున్న కాటారం గ్రామ పంచాయతీ సిబ్బంది అయిన పాడి సత్యం రాజు,తోట శేఖర్ లకు తీవ్ర గాయాలు అయినట్లు, వారిని అంబులెన్స్ లో భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని వంద పడకల ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.



# ఏసీబీకి పట్టుబడిన పంచాయతీ కార్యదర్శి



**హాజీపూర్, -నవభూమి:-** ఇందిరమ్మ ఇంటి బిల్లు కోసం లంచం అడిగిన పంచాయతీ కార్యదర్శి ఏసీబీకి పట్టుబడిన ఘటన మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని కర్ణమామిడిలో చోటు చేసుకుంది. ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి ఏసీబీ డీఎస్పీ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణమామిడి పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు మొదటి దఫా బిల్లు కోసం బేస్‌మెంట్ లేవల్ నిర్మాణం జరిగిన తరువాత ఫొటో కాప్చర్ తీసి ఉన్నతాధికారులకు పంపించాల్సిన అవసరం ఉంటుంది. అప్పుడే లబ్ధిదారులకు మొదటి దఫా బిల్లు మంజూరవుతుంది. పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి ఫొటో కాప్చర్ తీయడానికి గ్రామంలోని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారైన డొల్క నాగమణికి 30వేల రూపాయలు డిమాండ్ చేశారు. బ్రతిమిలాడగా 20వేల రూపాయలకు ఒప్పుకున్నాడు. ఈ విషయమై లబ్ధిదారు ఏసీబీ అధికారులను ఆశ్రయించింది. బుధవారం లబ్ధిదారు నివాసానికి వచ్చిన పంచాయతీ కార్యదర్శి 20వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. కేసు నమోదు చేసి కరీంనగర్ ఏసీబీ కోర్టుకు తరలించినట్లు తెలిపారు.పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి ఏసీబీ అధికారులకు పట్టుబడినట్టు గ్రామస్థులకు తెలియడంతో పంచాయతీ కార్యదర్శి ద్వారా ఇబ్బందులు పడిన 30 మంది బాధితులు డొల్క నాగమణి ఇంటికి చేరుకున్నారు. తాము కూడా లంచం ఇచ్చామంటూ న్యాయం చేయాలని నినాదాలు చేశారు.. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల కోసం, ఇంటి నిర్మాణానికి ఎన్‌వోసీల కోసం, ఇతరత్ర అవసరాల కోసం రూ. లక్షల్లో వసూలు చేశాడని ఏసీబీ అధికారుల ముందు వాపోయారు. లంచం ఇచ్చినట్టు ఆధారాలు ఉంటే తమకు తెలియజేస్తే చర్యలు తీసుకుంటామని ఏసీబీ అధికారులు తెలిపారు. కాగా పంచాయతీకార్యదర్శి ఏసీబీకి పట్టుబడడంతో గ్రామంలో సంబరాలు జరుపుకున్నారు.

# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి



**ఆసిఫాబాద్ -నవభూమి:-** బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని పరిష్కరించాలని సంబంధిత అ?ధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు.జిల్లాలో 30 పోలీసు యాక్టు అమలు శాంతిభద్రతల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ప్రశాంతా వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసా గించడానికి సెప్టెంబరు 1 నుంచి 30 వరకు జిల్లా అంతటా 30 పోలీసు యాక్టు అమలులో ఉంటుందని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 30 పోలీసు యాక్టు అమలులో ఉన్నందున ముంద స్తు అనుమతులు లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు నిర్వహించవద్దని సూచించారు. నిషేధిత ఆయుధాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసి గొలిపే ఎటువంటి ఆయుధాలు కలిగి ఉండవద్దన్నారు. లౌడ్ స్పీకర్లు, డీజేలు వంటివి నిషేధమని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.ఎస్పీకి సన్మానం గత సంవత్స రం జైనూరు మండల పరిధిలో జరిగిన సంఘటనలో ఒక మహిళపై హత్యాచారయత్నం, హత్యాయత్నం చేసిన నిందితుడికి ఆదిలాబాద్ ఎస్సీ, ఎస్టీ కోర్టు జీవిత ఖైదు, రూ.30 వేల జరిమానా విధించడంతో సోమవారం జైనూర్ మండల వాసులు ఎస్పీ కాంతిలాల్ పాటిల్‌ను మర్యాదపూర్వ కంగా కలిసి సన్మానించారు. తీర్పుతో సంతృప్తి వ్యక్తం చేస్తూ జిల్లా పోలీ సు శాఖ చేసిన కృషి మరువలేదని, నేరానికి పాల్పడిన వారికి శిక్ష తప్పద నే నమ్మకం ఈ తీర్పుతో కలిగిందని వారు అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరం చేసిన వారిని ఎవరినీ చట్టం వదిలి పెట్టదని, ఎవరైనా ఎంతటి ప్రభావం ఉన్న ఉన్నవారైనా చట్టరీత్యా తప్పక శిక్షపడుతుందన్నారు. మహిళలపై జరిగే నేరాల విషయంలో పోలీసు శాఖ కఠిన వైఖరి వలంభిస్తోందని తెలిపారు. ఇలాంటి నేరస్తులు ఎవరు శిక్ష నుంచి తప్పించుకోలేరన్నారు. కార్యక్రమంలో నాయకులు దేవేందర్, మోతి రాం, ఆనందరావు, భగవంతరావు, ఆనందరావు, దుందేరావు, భీంరావు, శ్యాంరావు, అర్జున్ పాల్గొన్నారు.

# వరద సహాయక చర్యలు చేపట్టండి




**ఆసిఫాబాద్ -నవభూమి:-** రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా ఏర్పడిన వరదల వల్ల జరి గిన నష్టాలపై త్వరగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య మం త్రి మాట్లాడుతూ ఆగస్టులో కురిసిన బారీ వర్షాల వలన జరిగిన ప్రాణ, ఆస్తి, పంట న ష్టాలపై పూర్తి వివరాలతో స్పష్ట మైన నివేదిక అందించాలని ఆదేశించారు.వ్యవసాయ రంగం, విద్యుత్, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, మున్సిపల్, జాతీయ రహదారుల శాఖల పరిధిలో జరిగిన నష్టాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నివాస గృహాలు దెబ్బతిన్నాయని, వంతెనలు తెగిపోయాయని, ఎస్‌డీఎఫ్ నిధులతో వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని ఆదే శించారు. అన్ని శాఖల పరిధిలో జరిగిన నష్టాన్ని నివేదిక రూ పంలో అందించాలని తెలిపారు. అన్ని శాఖలు కలుపుకొని ప్రాథమిక అంచనా నష్టం రూ. 4,124 కోట్లు ఉందని కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రకృతి విపత్తుల నిధులు వచ్చే విధంగా అన్ని జిల్లాల నివేదికలను క్రోడీకరించి రాష్ట్రస్థాయి నివేదిక రుపొందించాలని తెలిపారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టాలకు సంబంధించి ప్రకృతి విపత్తుల పరిధిలోకి వచ్చే వివరాలతో నివేదిక తయారు చేయాలన్నారు. జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రకృతి విపత్తులపై తక్షణమే స్పం దించి ప్రజారక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా జిల్లాలో ముగ్గురు మరణించారని, 46 నివాస గృహాలు దెబ్బతిన్నాయని, 50 మేకలు మృతి చెందాయని తెలిపారు. 15,000 ఎకరాల్లో పంట నష్టం, 20 పాఠశాలలు, 18 ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలు, కల్వర్టులు, రహదారులకు నష్టం జరిగినట్లు వివరించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వరదల కారణంగా జరిగిన నష్టాలపై క్షేత్రస్థాయిలో పర్యటించి అదికారుల సమన్వయంతో స్పష్టమైన నివేదిక అంది స్తామని తెలిపారు. ఎస్పీ కాంతిలాల్ పాటిల్, అదనపు కలెక్టర్ డేవిడ్, కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధశుక్లా, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, డీఆర్‌డీవో దత్తరావు, ఈఈలు కృష్ణ, గుణవంత్‌రావు, డీపీవో భిక్షపతిగౌడ్, డీఎంహెచ్‌వో సీతారాం పాల్గొన్నారు.

### అంకితభావంతో పనిచేస్తేనే

# ఉపాధ్యాయులకు గుర్తింపు



**సిరిసిల్ల -నవభూమి:-** అంకితభావంతో పనిచేస్తేనే ఉపా ధ్యాయులకు గుర్తింపు లభిస్తుందని జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయస్థాయి గుర్తిం పునకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కలెక్ట రేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవా రం జిల్లా విద్యా శాఖ అధ్వర్యంలో ఏర్పా టుచేసిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కలెక్టరేట్‌లో ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన చకినాల శ్రీనివాస్, గుర్రంకృష్ణారెడ్డి, కైరి పద్మ, సీహెచ్ సత్తయ్య, గోలి రాధాకిషన్, అరుకాల బాల్‌రెడ్డి, బోగారపు నవీన్, కట్టరవీం దర్, గోవుల కొండ శ్రీనివాస్, నూగూరి దేవేందర్, నరహరి నాగమ ణి, జంగిటి రాజు, పీచు సుభాష్‌రెడ్డి, గుండమనేని మహేందర్‌రా వు, దిడిగం స్రవంతి, బద్దం రవీందర్, ఓరుగంటి పద్మకళలను కలె క్టర్ సందీప్‌కుమార్ ఝూతో కలిసి విప్ ఆది శ్రీనివాస్ సన్మానిం చారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడు తూ విద్యారంగ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పక్కా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతోందన్నారు. ఇందులో భాగంగా 11వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిందని, ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించిందన్నారు. బదిలీలకు అవ కాశం కల్పించిందని వివరించారు. ఉపాధ్యాయ హక్కుల పరిరక్ష ణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అన్ని పాఠశాలల్లో వస తులు కల్పించేందుకు నిధులు మంజూరు చేస్తోందన్నారు. రాష్ట్రం లోని ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో 25 ఎకరాల విస్తీర్ణం లో అన్ని వర్గాల విద్యార్థులకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. అలాగే ఏటీసీ సెంటరులను కూడా మంజూరు చేసిందన్నారు. దీంతో విద్యార్థులు యువతకు వివిధ రంగాల్లో నైపుణ్యత అందిపు చ్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా సాంకేతిక, నైపుణ్యతను అందిపుచ్చుకోవాలని, విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. ఉత్తమ అవార్డులు పొందిన ఉపాధ్యాయులను స్ఫూర్తిగా తీసుకుని మిగతా ఉపాధ్యాయులు కూడా కృషి చేసి అవార్డులను స్వీకరించాలన్నారు. ఉపాధ్యాయుల అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు.జిల్లాలోని ఉపా?ధ్యాయులు జాతీ య, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యా య అవార్డులకు ఎంపిక కావాలని కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా ఆకాంక్షిం చారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవా న్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు తాము బోధిస్తున్న పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా కృషి చేయా లని, విద్యార్థులకు సులభమైన రీతిలో పాఠాలను బోధించాలని అన్నారు. విలువలు, క్రమశిక్షణ పాటిస్తూ విద్యార్థులకు ఆదర్శంగా నలువాలని అకాంక్షించారు. పదో తరగతి ఫలితాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాను రాష్ట్ర స్థాయిలో ఐదో స్థానంలో నిలిచిందని, జిల్లా ను ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలపై విద్యార్థులు, తల్లిదం డ్రులు నమ్మకం కలిగేలా బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్, సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్‌ప ర్సన్ వెల్ముల స్వరూపతిరుపతిరెడ్డి, వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, జిల్లా విద్యాధికారి వినోద్‌కుమార్, జిల్లా సంక్షేమాధి కారి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ విద్యాలయాల్లో 9,11వ తరగతిలోప్రవేశాలకుదరఖాస్తులు

**జనగామ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్(06)** పి.ఎం శ్రీ స్కూల్ జవహర్నవోదయవిద్యాలయాల్లో 9,11 వ తరగతి 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు కోరుతున్నట్లు ప్రిన్స్ పాల్ పూర్ణిమ తెలిపారు.ఉమ్మడివరంగల్ జిల్లా పి ఎం శ్రీ స్కూల్జవహర్ నవోదయ విద్యాలయాలో 9, 11వ తరగతి 2026-27ప్రవేశానికిసంబంధించిన ముఖ్యమైనసమాచారం:దరఖాస్తు గడువు:2025 సెప్టెంబర్23వరకూ ఎంపిక పరీక్ష 2026 ఫిబ్రవరి 7వ తేది అని తెలిపారు.అర్హతలు:అభ్యర్థులు ఉమ్మడి వరంగల్ జిల్లా వారై ఉండాలి.9వ తరగతికి దరఖాస్తు చేసుకునేవారు 2025-2026 విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదువుతూ ఉండాలి, అలాగే మే 1, 2011 నుండి జూలై 31, 2013మధ్యజన్మించిఉండాలి.11వతరగతికి దరఖాస్తుచేసుకునే వారు 2025-2026 విద్యా సంవ త్సరంలో10వతరగతిచదువుతూ ఉండాలి, అలాగే జూన్ 1, 2009 నుండి జూలై 31, 2011 మధ్య జన్మించి ఉండాలి.దరఖాస్తు విధానం: ఎన్విఎస్ వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.క్రింది లింకు ద్వారా కూడా దరఖాస్తు చేసుకోగలరని విద్యాలయ ప్రిన్సిపాల్ ..పూర్ణిమ వివరాలను తెలిపారు. తరగతి 9 : హెచ్ టి టి పి ఎస్// సిబిఎస్ఈఐటీఎంఎస్.ఎన్ఐసీ.ఇన్/2025/ఎన్ వి ఎస్.ఐ ఎక్స్ -9/తెలిపారు.తరగతి 11:హెచ్ టి టి పి ఎస్‌బీ// సిబిఎస్ఈఐటీఎంఎస్.ఎన్ఐసి. ఇన్/2025/ఎన్విఎస్ ఎక్స్ఐబి11/ ఇండెక్స్/ఇండెక్స్ఏఎస్పిఎక్స్ఈ ఆర్ఆర్వోఆర్పిఎటీహెచ్ =/2025/ఎన్విఎస్ఎక్స్ఐబి11/రిజిస్ట్రేషన్ క్లాస్ తెలిపారు.

## అంగరంగ వైభవంగా అనంత కోటి పద్మనాభ స్వామి వ్రతాలు





**మహాముత్తారం,సెప్టెంబర్ 6 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలంలోని మీనాజీపేట గ్రామంలో గల రంగనాథ స్వామి దేవాలయంలో శనివారం రోజున అనంత చతుర్థి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అనంత పద్మనాభ స్వామి వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఆలయ పూజారులు భక్తులకు అనాథ కోటి పద్మనాభ స్వామి వ్రతం ను క్లుప్తంగా వివరించారు. సుమారుగా 30 దంపతులు అనంత కోటి వత్తులు వెలిగించి భక్తిని చాటుకున్నారు.అధిక సంఖ్యలో మహిళలు,గ్రామ ప్రజలు,జిల్లా లోని పలు మండలాల నుండి సుమారుగా రెండు వందల మంది భక్తులు పాల్గొన్నారు.ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రధాన పూజారులు వచ్చిన భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యం లో భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ చేసారు. దేవాలయ ప్రాంగణంలో వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. శనివారం రోజున మీనాజీపేట లోని రంగనాథ శివాలయంలో భక్తుల సందడి పెరిగి ఒక పండుగ వాతావరణం నెలకొంది.అనంత చతుర్థి రోజున దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.

## చీమ శ్రీనివాస్ తలపెట్టిన మండల యాత్రను విజయవంతం చేయాలి



**జనగామ నవభూమి ప్రతినిధి :** తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ తలపెట్టిన మండల యాత్రను జిల్లాలోని ఉద్యమకారులు పెద్దఎత్తున తరలి వచ్చివిజయవం తం చేయ గలరని జిల్లా అధ్యక్షులు గుగులోతు .రాములు నాయక్ (దేవ్ సింగ్ )పిలుపునిచ్చారు. మన తెలంగాణలో 584 మండలాలు సందర్శించుట కొరకై మన యొక్క ఉద్యమకారులకిచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని కోరుతూ యాత్రను చేపడుతున్నా రన్నారు. తెలంగాణ ఉద్యమ కారుల పోరం రాష్ట్ర అధ్యక్షుడు గ్రామం, మండలాలలో యాత్రను చేపడుతున్నా విషయాన్ని ప్రతి ఒక్కతోటి ఉద్యమకారులకు తెలియజేయండని తెలుపడం జరిగిందన్నారు.ఈక్రమంలో అందరం కలిసి ఐక్యంగా మన హామీలకొరకుయాత్రకువిచ్చేస్తున్న రాష్ట్ర అధ్యక్షులను తప్పకుండా స్వాగతిద్దామని పిలుపు నిచ్చారు ముఖ్యంగా జనగామజిల్లాలోని12 మండలాల తెలంగాణ ఉద్యమ కారులకు పోరం నాయకులు నాయకురాలకు జిల్లా అధ్యక్షులు రాములు.నాయక్ తెలిపారు.ఉద్యమకారులందరూ12 మండలాల నాయకులు రాష్ట్ర జిల్లామండలాలవివిధఅనుబంధ నాయకులు మహిళా నాయకు రాల%శీ%దరూ మన మండలాల్లో ఉద్యమకారులకు స్వాగతం పలుకుదామనిసెప్టెంబర్13నుండి యాత్ర కొనసాగుతుందని తెలిపారు.ఉద్యమకారులైన ప్రతిఒక్కరు కలసి తప్పకుండా స్వాగతం పలకాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుగులోతు రాములు నాయక్(దేవ్ సింగ్)కోరుతున్నారు



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

**జైపూర్, -నవభూమి:-** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గంగిపెల్లి గ్రామంలోని పల్లె దవాఖానాను, ఆసుపత్రికి వెళ్లే రహదారులను పరిశీలించారు. పల్లె దవాఖానాకు వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం అందించాలన్నారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం కుందారం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రిజిష్టర్‌లు, మందుల నిల్వలు, వార్డులను పరిశీలించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, మెడికల్ ఆఫీసర్ శ్రావ్య, కేజీబీవో ఎస్‌వో ఫణిబాల పాల్గొన్నారు.యూరియా పక్కదారి పట్టకుండా చూడాలి మంచిర్యాల కలెక్టరేట్: జిల్లాలో కొనసాగుతున్న వ్యవసాయ సాగుకు అనుగుణంగా సకాలంలో యూరియా, ఎరువులు పంపిణీ చేయాలని కలెక్టర్ కుమార్‌దీపక్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ చాంబర్‌లో వ్యవసాయాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యూరియా, ఎరువులు నిల్వల సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. కార్యచరణ ప్రకారం సకాలంలో రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. యూరియా పక్కదారి పట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి చాత్రు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఇన్‌ఫ్లో ఎప్పకప్పుడు పర్యవేక్షించాలి.మండలంలోని ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌లోకి వచ్చే వరద ఇన్‌ఫ్లోను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మండలంలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి చేరుతున్న నీటి పరిస్థితిని పరిశీలించారు. ఈసందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టు నుంచి ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో వివరాలను ఎప్పటికప్పుడు అందించాలని అధికారులు ఆదేశించారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన బీజేపీ నేతలు



**కాటారం,సెప్టెంబర్ 6 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం గంగారం గ్రామంలో శనివారం రోజున మండల బీజేపీ పార్టీ నేతలు పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.వివరాల్లోకి వెళితే ఇటీవల అనారోగ్యంతో మరణించిన ములకల్ల వెంకట్ రెడ్డి దశ దిన కర్మకు హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అలాగే అనారోగ్యంతో మరణించిన బండారి మల్లయ్య కుటుంబ సభ్యులను,అనారోగ్యంతో మరణించిన పూసాల నర్సయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరి,ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి, రాష్ట్ర నాయకులు ములకల్ల మల్లారెడ్డి,జిల్లా కౌన్సిలర్ నెంబర్ బొమ్మన భాస్కర్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లడ్డు వేలంపాటలో రికార్డు ధర 2,92,116/- పలికిన వినాయక ప్రసాదం

### వేలంలో లడ్డు దక్కించుకున్న బిజెపి రాష్ట్ర నేత ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

**కల్వకుర్తి,ఊరుకొండ,సెప్టెంబర్ 7,నవభూమిన్యూస్:-**నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ముచ్చర్లపల్లి గ్రామంలో తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా పూజలు అందుకొని ఈరోజు గంగమ్మఒడికి చేరుకుంటున్న సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకుడు,కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు%ఌ%కరాటి అసోసియేషన్ జిల్లా చైర్మన్ బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి సన్నిధానంలో జరిగినటువంటి వేలంపాటలో పాల్గొని 2,92,116/- వేల రూపాయలకు లడ్డు కైవసం చేసుకోవడం జరిగింది.ఈ వేలం పాటలో లడ్డును కైవసం చేసుకున్న అన్న ముచ్చర్ల జనార్దన్ రెడ్డికి,అలాగే వారి కుటుంబ సభ్యులకు ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ రాబోయే కాలంలో మహోన్నత వ్యక్తిగా ఎదగాలని వినాయక భక్త బృందం సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో భక్తులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రమాకాంత్ జర్నలిస్టులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలి



**నాగర్ కర్నూల్,సెప్టెంబర్ 6,నవభూమిన్యూస్:-**నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జర్నలిస్ట్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అచ్చంపేట పట్టణంలో మాతృభూమి సంస్థ మరియు మహేంద్ర సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రమాకాంత్ జర్నలిస్టులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కుటుంబాల మధ్య ఏవైనా తగాదాలు ఉంటే, సొంత విషయాలు ఏవైనా ఉంటే చట్టపరంగా పోవాలని, న్యాయపరంగా చూసుకోవాలి తప్ప జర్నలిస్టుల అనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. జర్నలిస్టులకు 24 గంటల్లో బేషరతుగా క్షమాపణ చెప్పని యెడల అన్ని జర్నలిస్టు సంఘాలు, మేధావులు మరియు మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడుని సంప్రదించి రమాకాంత్ పై చర్యలకు పూనుకుంటామని హెచ్చరించారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిత్యం ప్రజల సమస్యలను ప్రభుత్వాలకు ప్రభుత్వ అధికారులకు తెలియజేస్తూ వాటి పరిష్కారంలో ముందుండే జర్నలిస్టులను తొక్కలో జర్నలిస్టులో అని తప్పుడుగా మాట్లాడడం సరైన పద్ధతి కాదని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. రమాకాంత్ బేషరతుగా జర్నలిస్టులకు జర్నలిస్టు కుటుంబాలకు క్షమాపణ చెప్పాలని లేదంటే నాగర్కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలో చేపడతామని తెలిపారు.

## పలు జీపీలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**కాటారం,సెప్టెంబర్ 6 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని పలు గ్రామ పంచాయతీ లలో శనివారం రోజున భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి సందర్శించి జీపీ రికార్డ్ లను తనిఖీలు చేశారు.మద్దులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ రికార్డు లను తనిఖీలు చేశారు. మద్దులపల్లి గ్రామ పంచాయతీ లోని పల్లె ప్రకృతి ప్లాంటేషన్ పనులను,అలాగే కొత్తపల్లి లోని మహిళా శక్తి టిఫిన్ సెంటర్ ను సందర్శించారు. అనంతరం కొత్తపల్లి గ్రామ పంచాయతీ లోని రికార్డు లను తనిఖీలు నిర్వహించి,ప్రైమరీ పాఠశాల,అంగన్వాడి సెంటర్ లను సందర్శించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి,కాటారం ఎంపిడిఓ అద్దూరి బాబు,మండల పంచాయతీ అధికారి వీరస్వామి,కాటారం అటవీ శాఖ రేంజ్ అధికారి తదితరులు పాల్గొన్నారు.



## మార్వాడి దుకాణాల్లో స్థానికులకు ఉపాధి ఏది?

### స్వీట్ షాపు, ప్లైవుడ్ షాపులు, బట్టల దుకాణాలు,జనరల్ ఐటమ్స్, పలు దుకాణాలు నిర్వహిస్తున్న మార్వాడీలు పనిచేయాల్సిన వర్కర్స్ మార్వాడీలే స్థానికులకు ఉపాధి ఏది

**జన్నారం,నవభూమి:-** స్థానికంగా పలు వ్యాపారాలను నిర్వహిస్తూ స్థానికులకు ఉపాధి కల్పించకుండా మార్వాడీలు తమ వ్యాపారాలను పెంచుకుంటున్నారు సుమారు గత పది పదిహేను సంవత్సరాలుగా మండల కేంద్రంలో స్వీట్ షాప్,పానీ పూరి, జనరల్,తదితర దుకాణాలు ఏర్పాటు చేసుకుని ఆ దుకాణాలలో కావలసిన వర్కర్స్ ను మార్వాడి వారినే నియమించుకుంటున్నారు. ఇక్కడి వారికి ఉపాధి కల్పించకపోవడం వలన స్థానికులకు ఉపాధి లేకుండా పోవడమే కాకుండా కొంచెం అసంతృప్తి కలుగుతుంది అంతేకాకుండా వీరి వ్యాపారాల వలన స్థానికంగా ఉండే వ్యాపారాలకి కొంతమేర ఇబ్బంది కలుగుతుంది.గత కొంతకాలంగా మార్వడీలు గో బ్యాక్ అనే నినాదం బలంగా వినిపిస్తుండటం వలన స్థానిక ప్రజల్లో ప్రశ్నలు ఉత్పన్నమ వుతున్నాయి. ఇక్కడి వారికి కూడా ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందని ప్రజలు పేర్కొంటున్నారు.

## ఎంపీటీసీ వారీగా డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా, డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితాను ప్రచురన



**నేరేడుచర్ల సెప్టెంబర్ 06 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా పాలకుడు మండలం ప్రజాపరిషత్ కార్యాలయం, పాలకీడు నందు మరియు ఎంపీటీసీ గ్రామ పంచాయతీల నందు ఎంపీటీసీ వారీగా డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా, డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితాను ప్రచురించడం జరిగింది. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రకారం మండలంలో మొత్తం: 21468( : 10358, : 11110) ఓటర్లు , డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితా ప్రకారం మండలంలోని స్థానాలకు గాను 41 పోలింగ్ స్టేషన్స్ ని గుర్తించడం జరిగినది.

## ఘనంగా గురుపూజోత్సవం



**నేరేడుచర్ల సెప్టెంబర్ 06 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కేంద్రంలోని స్థానిక శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో భారతదేశ మొదటి ఉప రాష్ట్రపతి, దేశ రెండవ రాష్ట్రపతి, ఉత్తమ ఉపాధ్యాయులైన సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి అయిన, సెప్టెంబరు 05 జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఆయా తరగతి విద్యార్థులు శాలువాలు బొకేలు మొమెంటులతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కొనత%శీ%. సీతారాంరెడ్డి ఎంబీఏ మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు తరగతి గదులలో నిర్మితమ వుతుందని విద్యార్థులందరూ ఉన్నత విలువలు కలిగి, ఉత్తమ పౌరులుగా ఎదిగి, కుటుంబానికి, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హెూటల్‌లో రూ.82లక్షలు చోరి: పరిశీలించిన డిఎస్పీ రాజశేఖర్ రాజు

**మిర్యాలగూడ నవభూమి సెప్టెంబర్ 6:-** మిర్యాలగూడ పట్టణం సాగర్ రోడ్డు వైష్ణవి గ్రాండ్ హెూటల్ లో సుమారు 82లక్షలు చోరికి గురైనట్టు హెూటల్ నిర్వాహకులు ఆర్. రవి ఒన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు శనివారం నిశితంగా పరిశీలించారు. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఒకటి రెండు గంటల మధ్య ఆఫీస్ రూం నుండి చోరి జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. నల్లగొండ నుండి క్లూస్ టీం వచ్చి వేలి ముద్రలు సేకరించారు. చోరి చేసిన ఒక్కడే ఉంటాడని అనుమానిస్తున్నారు. దొంగ ఆఫీస్ రూం తలుపు తాళం ధ్వంసం చేసి లోనికి వెళ్లి టేబుల్ డ్రాలో డబ్బులు తస్కరించాడు. హెూటల్ లో అన్ని చోట్ల సీసీ కెమెరాలుండగా ఆఫీస్ రూం వద్ద లేకపోవడం గమనార్హం. ఈ సందర్భంగా డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు మాట్లాడుతూ త్వరలో చోరి చేసిన వారిని పట్టుకుంటామన్నారు. చోరికి పాల్పడిన తీరును బట్టి పరిశీలిస్తే తెలిసిన వాడే చేసి ఉంటాడని అనుమానిస్తున్నారు. సంఘటన స్థలాన్ని మిర్యాలగూడ ఒన్, టూ టౌన్, రూరల్ ఇన్స్పెక్టర్లు సోమనర్సయ్య, ఎం. నాగభూషణరావు, పి ఎన్ డి ప్రసాద్ లు పరిశీలించారు.








## ముసాయిదా ఓటర్ జాబితా,పోలింగ్ స్టేషన్‌ల ప్రచురణ



**కాటారం,సెప్టెంబర్ 6 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికలు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కొరకు శనివారం రోజున కాటారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారిగా ఓటర్ల తుది జాబితాను ప్రచురణ చేయడం జరిగిందని కాటారం ఎంపిడిఓ అద్దూరి బాబు ఒక ప్రకటనలో తెలియజేసారు.పోలింగ్ స్టేషన్ ల వివరాలు కూడా ప్రచురించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ కాటారం మండలంలోని 24 గ్రామ పంచాయతీలో గల 210 వార్డులకు గాను మొత్తం ఓటర్లు 30785 అని,ఇందులో పురుషులు 14883,స్త్రీలు 15894,ఇతరులు 08 అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అద్దూరి బాబు,మండల పంచాయతీ అధికారి వీరస్వామి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్కారుపై ప్రజల్లో అయోమయం..అటకెక్కిన ఆరు గ్యారెంటీ హామీలు

**కల్వకుర్తి,ఊర్కొండ,సెప్టెంబర్ 6,నవభూమిన్యూస్:-** ఊర్కొండ మండలం రేవల్లి గ్రామంలో ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు అమలు పేరుతో అధికారంలోకి వచ్చిన నేటికి అమలు కాకపోవడంతో గ్రామంలో నిరాహార దీక్ష బిజెపి నాయకులు చేపట్టడం జరిగింది. ఈ నిరాహార దీక్షను విరమింప చేయడానికి బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షా విరమింప చేశారు. ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ఆరు గ్యారెంటీలు మాత్రం నేటికీ అమలు కాలేదని,గ్రామాల అభివృద్ధి జరగడంలేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. మాదారం నుండి రేవల్లి గ్రామం వరకు రోడ్డు నిర్మాణం చేయాలని, సరైన బస్సు సౌకర్యాలు లేవని ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామానికి కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా కౌన్సిల్ సభ్యులు లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్, కార్యదర్శి పరుశరాం,భూత్ అధ్యక్షులు అశోక్, మహిళా అధ్యక్షురాలు బొబ్బిలి సునీత, భద్రయ్య, అర్జున్ రెడ్డి, మల్లేష్,రమేష్, సాయిలు, దినేష్,నరసింహ, సంజీవరెడ్డి,చంద్రయ్య,బాలమైసయ్య, రేణుక,చంద్రమ్మ, శ్రీకాంత్,లక్ష్మమ్మ ,నాగదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం మధ్యాహ్నం వరకు వినాయక నిమజ్జనాలు



**హైదరాబాద్:-నవభూమి:-** నగర వ్యాప్తంగా వినాయక నిమజ్జనాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. హుస్సేన్ సాగర్‌తో పాటు పలు చెరువుల వద్ద వినాయక నిమజ్జన వేడుకలు చాలా ఘనంగా జరుగుతున్నాయి. డప్పు చప్పుళ్ళు, భక్తి పాటలతో ఊరేగింపుగా వచ్చే వివిధ రూపాల గణనాథులను చూడ్డానికి రెండుకళ్లు సరిపోవుడం లేదు. ఈ నేపథ్యంలో నగర సీపీ సీవీ ఆనంద్ మీడియాతో మాట్లాడారు..నగరంలో ఇంకా 4,700 విగ్రహాలు నిమజ్జనం కావాల్సి ఉందని సీపీ ఆనంద్ తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం వరకు నిమజ్జనాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. వినాయక నిమజ్జన వేడుకల నేపథ్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ ఏడాది టెక్నాలజీ ఆధారంగా విగ్రహాల నిమజ్జనం జరుగుతుందని పేర్కొన్నారు. జియో ట్యాగింగ్‌తో విగ్రహాల గుర్తింపు, వివరాల నమోదు చేసుకున్నట్లు గుర్తు చేశారు. 9 డ్రోన్ కెమెరాల ద్వారా గణేష్ నిమజ్జనాల పర్యవేక్షణ చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రశాంతంగా నిమజ్జన వేడుకలు జరిగేలా తెలంగాణలోని పోలీసులతో పాటు ప్రత్యేక బలగాలను కూడా రంగంలోకి దింపినట్లు సీపీ స్పష్టం చేశారు.

## అతడి ద్వారానే సెటిల్‌మెంట్లు చేసిన సంతోష్

**హైదరాబాద్, -నవభూమి:-** బీఆర్ఎస్ పార్టీలో తాజాగా చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. దుబ్బాకకు మీ కుటుంబం చేసిన అన్యాయం గురించి తాను అనేక సార్లు చెప్పానన్నారు. అలాగే దుబ్బాకు హరీష్ రావు వల్లే అన్యాయం జరిగిందని కూడా తాను ఆనాడే చెప్పానని తెలిపారు. బీఆర్ఎస్‌లో తాను ఓడిపోవడానికి కారణం ఏమిటో కూడా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు గతంలోనే చెప్పానన్నారు. ఒకే విమానంలో సీఎం రేవంత్ రెడ్డి, హరీష్ రావులు ప్రయాణం చేశారని తాను గతంలోనే చెప్పానని పేర్కొన్నారు. అయితే కవిత చెప్పిన దాంట్లో కొత్తదనం ఏమీ కనిపించడం లేదన్నారు.మోకిల్లాలో జరుగుతున్న విల్లా ప్రాజెక్ట్‌పై విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అలాగే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రావులపై వెంటనే ఏసీబీ డీజీతో విచారణ జరిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన సూచించారు. గతంలో నార్సింగి టాస్క్‌ఫోర్స్ డీసీపీగా సందీప్ రావు చేసిన అరాచకాలు చెప్పాల్సి ఉందేదన్నారు. సంతోష్ రావు వియ్యంకుడి హెూదాలో మాత్రమే సందీప్ రావు అనేక అరాచకాలు చేశారని వివరించారు. అతడి ద్వారానే సంతోష్ రావు సెటిల్‌మెంట్లు చేసేవారన్నారు.ఇక సందీప్ రావును కేసులో ఎందుకు చేర్చ లేదంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. పార్టీలోకి వెళ్లాలా? వద్దా? అని కవిత ఊగిసలాడుతున్నారని అనిపిస్తుందంటూ అభిప్రాయపడ్డారు. ఆ ఎమ్మెల్సీలపై పార్టీలో ఉన్నప్పుడు ఎందుకు మాట్లాడలేదంటూ కవితపై ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు.

## దేశ భవిష్యత్తుని నిర్ణయించేది ఉపాధ్యాయులే,నవసమాజ నిర్మాణకర్తలు అధ్యాపకులు

### కరస్పాండెంట్ రాజేందర్ ప్రిన్సిపాల్ సదానందం గౌడు



**కల్వకుర్తి, సెప్టెంబర్6,నవభూమిన్యూస్:-**కల్వకుర్తి పట్టణంలోని జూనియర,డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ సదానందం గౌడుఅధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల కరస్పాండెంట్ రాజేందర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ భారతీయ సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి గొప్ప గౌరవం కలదు. గురు శిష్యుల బంధం మహోన్నతమైనది. సర్వేపల్లి రాధాకృష్ణన్ టీచర్ నుంచి వైస్ చాన్సులర్ గా ,దేశభక్తినిగా,రష్యా దేశానికి రాయబారిగా సమర్ధవంతంగా విధులు నిర్వహించారన్నారు .ప్రిన్సిపాల్ సదానందం గౌడు మాట్లాడుతూ ఏ స్వార్థం లేకుండా ,ఏమీ ఆశించకుండా , తనను మించిన వారు తన శిష్యులు కావాలని మనసారా దీవించే విశాల హృదయం గరువుదని తాను కరిగిపోతూ కొట్లాదిమంది హృదయాల్లో జ్ఞానజ్యోతులు వెలిగించే త్యాగమూర్తులే అధ్యాపకులని, విద్యార్థులు దేశ భవిష్యత్తుకు,నవ సమాజ నిర్మాణ కర్తలని విద్యా , విజ్ఞానం ,చదువు, సంస్కారం, క్రమశిక్షణ,దేశభక్తిని విద్యార్థుల్లో కల్గించి వాళ్ళ సర్వతో ముఖాభిద్ధికి జీవితాన్ని అంకితం చేసేవారే గురువులని సదానందం గౌడు పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కళాశాల అధ్యాపకులను శాలువా, మెమొంటోలతో ఘనంగా విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నవీన్ కుమార్ ,యాదయ్య,ప్రభాకర్ గౌడ్,మొగులయ్య,శ్రీశైలం గౌడు,రామకృష్ణ,శ్రీనివాస్, బాలరాజ్,ఉమేష్, హుస్సేన్ భాగ్యలక్ష్మి,షబానా బేగం,శరత్ కుమార్ పాల్గొన్నారు .

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి,సెప్టెంబర్ 6,నవభూమిన్యూస్:-**నాగర్కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం తిమ్మరాసిపల్లి గ్రామానికి చెందిన పి జంగయ్యకు 4 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీద అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మే ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమ్మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యువనాయకులు జూపల్లి అరుణ్ జన్మదినోత్సవ వేడుకలు

**వీపనగండ్ల సెప్టెంబర్ 7 నవభూమి:** వీపనగండ్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నియోజకవర్గ యువ నాయకుడు జూపల్లి అరుణ్ బాబు జన్మదినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచుకొని జూపల్లి అరుణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ,,,నియోజకవర్గంలో తండ్రికి తగ్గ తనయుడిగా కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ప్రజా సంక్షేమ పాలనలో భాగస్వామ్యం అవుతూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. అలాగే రత్నగిరి ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేస్తున్న జూపల్లి అరుణ్ బాబు భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయిలో ఎదగాలని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు డాక్టర్ గౌదల బీరయ్య, ఎంపిటిసిల మాజీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్, మండల మార్కెట్ డైరెక్టర్ చైర్మన్ సుదర్శన్ రెడ్డి, ఎత్తం కృష్ణయ్య, వైయస్ వెంకటయ్య, చక్ర వెంకటేష్, వెంకట రాజయ్య, ఎండి అఖిల్, క్యాతం కురుమయ్య, గోపి, కావలి మహేష్, వీపనగండ్ల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు నాయకులు ఆయా గ్రామాల గ్రామ అధ్యక్షులు ప్రజలు పాల్గొన్నారు.



